క్లుప్తంగా

'ధరణి' లోపాలను సవరించాలని వినతి

రామన్నపేట : ధరణి లోపాలను సవరించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, ఆనంద్, విజయ భాస్కర్, పెంటయ్య, ఉపేందర్, మల్లయ్య, నర్సింహ, శ్రీనివాస్, నగేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలో బుధవారం బీజేపీ బూత్ స్థాయి కమిటీని ఆపార్టీ మండల అధ్యక్షుడు కడియం సోమన్న, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. బూత్‌స్థాయి అధ్యక్షుడు అవిరేండ్ల లింగయ్య, ఉపాధ్యక్షుడు మహేష్‌రెడ్డి, అలివేలు, ప్రధాన కార్యదర్శి సైదులు రెడ్డి, కార్యదర్శులు అనంతుల స్వామి, సురేష్, సభ్యులుగా మనోహర్‌రెడ్డి, నర్సి రెడ్డి, అరుణ రజిని, రమేష్ యాదగిరి ఎన్నికయ్యారు.

పూర్వవిద్యార్థికి నగదు ప్రోత్సాహకం

రామన్నపేట : మండల కేంద్రంలోని స్వామి వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ తిరుగుల మల్లికార్జున్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల పూర్వవిద్యార్థి నీల మానసకు రూ.10వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. సీఏ పూర్తిచేసిన మానసకు ఉన్నత చదువుల ఖర్చులకోసం ఈ ప్రోత్సాహకం అందించనట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు మమత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు అందజేత

భువనగిరి : పట్టణంలోని బోయవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల కు బుధవారం యువ టీం ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువ టీం కన్వీనర్ రాజు, కౌన్సిలర్ రేణుక, సత్య, శివప్రసాద్, ప్రణీత్ పాల్గొన్నారు.

చేనేతపై జీఎస్టీ రద్దుచేయాలి

ఆత్మకూరు(ఎం): చేనేత పరిశ్రమపై జీఎస్టీ రద్దు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో రచ్చ గోవర్ధన్, బుచ్చిరాములు, గుర్రం నర్సింహ, రచ్చ భిక్షపతి, సుల్తాన్ కృష్ణమూర్తి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

గుండాల: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డీ.ఖలీల్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంతో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, భిక్షమయ్య, విజితారెడ్డి, వరలక్ష్మి, బాలకృష్ణ, శ్రీనివాస్, సీహెచ్.ప్రకాష్, ప్రసాద్, మొగులాల్, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి: మండలంలోని చిన్న లక్ష్మాపురం గ్రామంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ, సీసీ రోడ్డు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు బుధవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, వైస్‌ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్ లు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సుంకరి శెట్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సంతోష భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

మన ఊరు - మన బడితో పాఠశాలల అభివృద్ధి

భువనగిరి : మన ఊరు – మన బడితో పాఠశాలలు అభివృద్ధి చేసుకోవచ్చని ఎంపీపీ నరాల నిర్మల అన్నారు. బుధవారం భువనగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆమె పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమె వెంట సర్పంచ్ కస్తూరి మంజుల, సాయిబాబు, నర్సింహ, కావ్య, భాగ్యలక్ష్మి, శ్రావణి, మాజీ ఎంపీటీసీ మచ్చ మాలతి, సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు శశికుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్ స్వామి పాల్గొన్నారు.

మాణిక్‌రావ్ ఠాక్రేను కలిసిన నాయకులు



ఆలేరురూరల్ : పుష్పగుచ్ఛం అందజేస్తున్న జనగాం ఉపేందర్ రెడ్డి

ఆలేరురూరల్ : హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రేను బుధవారం ఆలేరు టీపీసీసీ కార్యదర్శి ఉపాధ్యక్షుడు జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మానిక్‌రావు థాక్రేను బుధవారం కాంగ్రెస్ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ జిల్లా అధ్యక్షుడు సుబ్బూరు శ్రీనివాస్, నాయకులు పిషియొద్దీన్ సురేష్, వెంకట్‌రెడ్డి, సద్గురు రావు తదితరులు ఉన్నారు.

భయం గుప్పిట్లో చదువులు

- శిథిలావస్థకు చేరిన ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం
- సరిపడా మరుగుదొడ్లు లేక విద్యార్థుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కళాశాల భవనం



పగుళ్లు పట్టిన తరగతి గదులు

ఆలేరురూరల్ : ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరి, ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. సరిపడా తరగతి గదులు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

కళాశాలలో 280 మంది విద్యార్థులు

ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను 6.11 గుంటల విస్తీర్ణంలో 1983లో ఏర్పాటు చేశారు. మొత్తం 7 కోర్సుల్లో 280 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 20 మంది లెక్చరర్లు ఉన్నారు. కళాశాలలోని మొత్తం 13 రూముల్లో 2 రూంలు మాత్రమే విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. 12 రూములు శిథిలావస్థకు చేరాయి. గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. అందులోని 9 గదుల్లో ఎలక్ట్రికల్ వైరింగ్ పూర్తిగా దెబ్బతిన్నది. 4 రూముల్లో మాత్రమే ఫ్యాన్లు ఉన్నాయి. విద్యార్థునులకు టాయిలెట్స్ సౌకర్యం లేదు. దీంతోపాటు ల్యాబ్ సౌకర్యంగా లేక ప్రాక్టికల్స్ చేయలేకపోతున్నామని సైన్స్ విద్యార్థులు వాపోతున్నారు. ఉన్న కంప్యూటర్స్ కూడా పనిచేయడం లేదు. కళాశాలకు ప్రహరీ కూడా లేకపోవడంతో పశువులు సైతం ఆవరణలోకి వస్తున్నాయి. అటెండర్ పోస్టు ఖాళీగా ఉంది. లైబ్రరీ రూం, రీడింగ్ రూంలు లేక విద్యార్థులు చదువలేకపోతున్నారు.

సరిపడా గదులు లేవు



కళాశాలలో తరగతి గదులు సరిగా లేవు. ఉన్న గదులు శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి. వర్షం పడితే ఇబ్బందులకు గురవుతున్నాం. లైబ్రరీ, రీడింగ్ రూం లేక చదువుకోలేకపోతున్నాం.

– రాఘవేంద్ర, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం

సమస్యలు పరిష్కరించాలి



కళాశాలలో 280 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు, గదులు కూడా సరిపోవడం లేదు. శానిటేషన్ సరిగా చేయడం లేదు. కళాశాల వాతావరణం ఆహ్లాదకరంగా లేక చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నాం. కళాశాల సమస్యలను పరిష్కరించాలి.

– తుంగ వైష్ణవి, ఎంపీసీ మొదటి సంవత్సరం

ఇబ్బందులు పడుతున్నాం



కళాశాలలో తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నాం. ల్యాబ్ పరికరాలు లేక ప్రాక్టికల్స్ చేయలేకపోతున్నాం. ప్రాక్టికల్స్ ల్యాబ్ రూం శిథిలావస్థకు చేరడంతో పైనుంచి పెచ్చులు ఎప్పుడు ఊడి పడతాయోనని భయంగా ఉంది.

– పూజ, బైపీసీ మొదటి సంవత్సరం

భీమలింగం కాల్వలో గుర్రపుడెక్కను తొలగించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

వలిగొండ : మండలంలోని భీమలింగం కాల్వలో చేరిన గుర్రపుడెక్క ఆకును తొలగించాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కతో కాల్వకట్టలపై నీరుపొంగి పక్క పొలాల్లో ప్రవహించి పంట నష్టం జరుగుతుందని వలిగొండ మండలంలోని మాందాపురం, నాతాళ్లగూడెం, అక్కంపెల్లి, లింగరాజుపెల్లి సర్పంచులు నీటిపారుదల శాఖ అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆయా గ్రామాల పరిధిలో సాగునీటి కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించి రైతులకు పంటనష్టం జరుగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ లూజ్‌లైన్, లోఓల్టేజీ, ఓవర్ లోడు సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్‌నర్సింహ, ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్

బీబీనగర్: మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, తహసిల్దార్ అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల రసాయన పరిశ్రమలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరహార దీక్షకు బుధవారం కొనసాగింది. దీక్షకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి తంగళపల్లి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు సుర్వి వేణుగౌడ్, సందిగారి బస్వయ్య, పెంటయ్య, సత్యనారాయణ, అగమయ్య, ఉప్పలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కుడారై ఉత్సవం



రాజాపేట : పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో బుధవారం కుడారై ఉత్సవాలను కనులపండువగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ఉత్సవమూర్తులకు అభిషేకాలు చేశారు. 108 నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మెన్ వనం ఉపేందర్, కొంపల్లి సుదేష్, శీల నాగభూషణం, గంజి నరేష్, బందెల రాములు, కోట సుధాకర్, బోయపల్లి యాదయ్య, నర్సింహాచారి, బైరబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలోని శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం కుడారై ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు శ్రీకృష్ణమాచార్యులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కుల సంఘాల వ్యాఖ్యలను నిరసిస్తూ బైక్ ర్యాలీ



రాస్తారోకో చేస్తున్న నాయకులు

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నీరా ప్రాజెక్టుకు వేదామృతం పేరు పెడితే బ్రాహ్మణ కుల సంఘాలు వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ జై గౌడ, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జై గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్, బీసీ సంఘం నాయకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చిన నీరాకు వేదామృతం పేరు పెడితే తప్పేంటని ప్రశ్నించారు. కల్లు గీత కార్మికులకు జీవనోపాధి లేకుండా నీరా ప్రాజెక్టును అడ్డుకోవడానికి బ్రాహ్మణ కుల సంఘాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో గీత సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బీసు సత్తయ్య గౌడ్, గనగాని కృష్ణ, మాజీ అధ్యక్షులు బుర్ర యాదయ్య, చంద్రయ్య, రాజయ్య, యాదగిరి, దేవాంజీ, మల్లేషం, బీసు భాషా, వెంకన్న, నర్సింహ పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



భువనగిరి : సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు



చౌటుప్పల్ : బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

భువనగిరి : పట్టణంలోని జీనియస్ హైస్కూల్లో బుధవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గులు వేశారు. అనంతరం బోగి మంట వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలంరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఏఓ రవి, శ్రీకాంత్, చంద్రం పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని సాన్‌జాన్ హైస్కూల్‌లో బుధవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, మంజుల, శైలజ, పాఠశాల కరస్పాండెంట్ సావియో బాబు, ఫాదర్ సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, జిల్లా మహిళ మోర్చా కార్యదర్శి కుమ్మరిండ్ల లక్ష్మి, మండల మోర్చా అధ్యక్షురాలు గందమల్ల రమాదేవి, రాజు, శేఖర్, సందీప్, పరుశరాం, భాను, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

భువనగిరి : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ అన్నారు. వివేకానంద జయంతిని పురష్కరించుకుని బుధవారం పట్టణంలో ఏబీవీపీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నగర కార్యదర్శినల్లబెల్లి శివకుమార్, ఎస్‌టీడీ విభాగ్ కన్వీనర్ సామల సాయికుమార్, మణికంఠ, సంజయ్, ఉదయ్, సంజన తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏబీవీపీ నాయకులు

గెలుపోటములు సహజం

ఆత్మకూరు(ఎం): మండలంలోని పుల్లాయిగూడెంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను బుధవారం బీజేపీ నాయకుడు పడాల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, అబ్బయ్య, ఇంద్రారెడ్డి, కాశీనాథ్, సత్తిరెడి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

భువనగిరిటౌన్ : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా యువజన క్రీడాల శాఖ జిల్లా అధికారి ధనుంజయ్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని హన్మాన్‌వాడలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సోమ రాజిరెడ్డి, సుధాకర్, వివేకానంద, మల్లేశ్, నర్సింహ, జహంగీర్ ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆ సంఘం నాయకులు ఆవి ష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీరాములు ఉన్నారు.

కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన కల్పించాలి



భువనగిరి : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీశైలం

భువనగిరిటౌన్ : కంటి వెలుగు రెండో విడతపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన అంజనేయులు కోరారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై మెప్మా అధికారులు, రిసోర్స్ పర్సన్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో నిర్వహించారు. అనంతరం భువనగిరిలోని అర్బన్ కాలనీలో ప్రహరీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు బుధవారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఉన్నారు.

యాదగిరిగుట్ట: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చీర శ్రీశైలం, కంటి వెలుగు నోడల్ అధికారి డాక్టర్ వినోద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బందితో కంటి వెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతో సమీక్ష

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమంపై మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కంటి వెలుగు ఏర్పాటు సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రెండు వార్డులకు కలిపి ఒక కంటి వెలుగు కేంద్ర ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కాటంరాజు, వైద్యాధికారి వంశీకృష్ణ, కౌన్సిలర్ మమత సాయి, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఖలీల్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, వైద్యాధికారి హైమావతి, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : రెండో విడత కంటి వెలుగును విజయవంతం చేయాలని ఎంపీపీ గుత్త ఉమాదేవి కోరారు. బుధవారం సంస్థాన్ నారాయణపురంలో కంటి వెలుగుపై ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీడీఓ రాములు, జిల్లా ఎన్‌సీడీ ప్రాజెక్టు ఆధికారి సుమన్‌కళ్యాణ్, మండల వైద్యాధికారి జోత్స్నాదేవి, వైద్యుడు నరేష్, లక్ష్మి, అమృతమ్మ, పుష్ప, సమీవుల్లాఖాన్ తదితరులున్నారు. సంస్థాన్ నారాయణపురం పీహెచ్‌సీలో బుధవారం కంటి వెలుగుపై ఆరోగ్య సిబ్బందికి మండల ఇన్‌చార్జ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి కంటి వెలుగు నమునాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి సరోజ, జిల్లా ఎన్‌సీడీ ప్రాజెక్టు అధికారి సుమన్‌కళ్యాణ్, మండల వైద్యాధికారి జోత్స్నాదేవి, వైద్యుడు నరేష్, లక్ష్మి, అమృతమ్మ, పుష్ప ఉన్నారు.

తుర్కపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పీటీసీ ధనావత్ బిక్కు నాయక్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి శ్యాంసుందర్, ఎంపీడీఓ నూనె ఉమాదేవి, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మండల మెడికల్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ వినోద్, శ్రీ వాస్తవ్, హరీష్ పాల్గొన్నారు.

బీజేపీతోనే ఓబీసీలకు న్యాయం



సమావేశంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా ఉమ్మడి జిల్లా నాయకులు

యాదగిరిగుట్ట: బీజేపీతోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్‌రాజ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా బీజేపీ ఓబీర్సీ మోర్చా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పెరిక సురేష్, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, సంజయ్, జిల్లా ఇన్‌చార్జ్ ఆనంద్‌గౌడ్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు భవాని ప్రసాద్, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, సూర్యాపేట అధ్యక్షుడు గణేష్‌గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వలిగొండ : మండల పరిధిలోని మల్లెపల్లికి గ్రామానికి చెందిన ఈతప శ్రీనివాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.10,500ల చెక్కును బుధవారం స్థానిక టీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె లింగస్వామి, ద నరేష్, కొమరయ్య, శ్రీశైలం, నరసింహ, సుధాకర్, రామచంద్రు, కృష్ణ భిక్షపతి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని రామారం, మరిపడిగ, వెల్మజాల, అనంతారం, సుద్దాల గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం ఎంపీపీ తాండ్ర అమరావతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గాయత్రి, శ్రీనివాస్, సంగి బాలకష్ణ, డెన్నిస్‌రెడ్డి ఉన్నారు.

జెడ్పీ సీఈఓకు సన్మానం

మోత్కూరు : నల్లగొండ జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డిని బుధవారం మోత్కూరుకు చెందిన జన విజ్ఞాన వేదిక, బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ సభ్యులు కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో భాస్కరాచారి, వనం శాంతికుమార్, సుబ్రహ్మణ్యశర్మ, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ నాయిని నర్సింహ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ఏనుగు స్వరూప, రైతు సమితి కోఆర్డినేటర్ సామ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బంధారపు భిక్షపతి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. టీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మా రెడ్డి సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం స్థానిక టీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల నరేష్, సిరికొండ జహంగీర్, హైమద్, రవిశంకర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన కోరబోయిన సర్వయ్య, ముత్తిరెడ్డి మత్తయ్యలు ఇటీవల మృతి చెందారు. సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్ బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి రూ. 15వేల ఆర్థికసాయం అందజేశారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ : వలిగొండ అభివృద్ధికి ఈజీఎస్ నిధులు రూ. 5 కోట్లు మంజూరైన సందర్భంగా బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాగేలి సుధాకర్, సత్తయ్య, రాములు, శ్రీనివాస్,మైసోళ్ల మత్స్యగిరి పాల్గొన్నారు.

క్రీడోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 20న మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాల కరపత్రాన్ని బుధవారం ఎస్ఐ వి.జానకిరాంరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ యాకూబ్ రెడ్డి, కౌన్సిలర్ కుమారస్వామి, నగేష్, మర్రి అనిల్, నగేష్, నరేష్, అశోక్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

భువనగిరిటౌన్ : సంక్రాతి పండుగను పురష్కరించుకుని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో బుధవారం ఆ వార్డు కౌన్సిలర్ పచ్చాల హేమలతజగన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కాచరాజు జయప్రకాశ్, అవుల వినోద్, సురేష్, బాలు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో యువకుడికి గాయాలు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. గుండ్లగుడెం గ్రామానికి చెందిన వంశీ బీసీ కాలనీ నుంచి ద్విచక్రవాహనంపై ఆలేరు వైపు వెళ్తుండగా కారు ఢీకొట్టింది. దీంతో వంశీకి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు : పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఎంపీపీ రచ్చ కల్పన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళి, పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది యాదవరెడ్డి, ఎస్.రాంరెడ్డి, మమత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎ.దేవేందర్, ఖలీల్, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, హైమావతి, మల్లయ్య, భాషయ్య, పాల్గొన్నారు.

'దివీస్' సహకారం అభినందనీయం

చౌటుప్పల్ : విద్యారంగ అభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ కొర్పూరి సైదులు అన్నారు. బుధవారం జైకేసారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండమీది యమునయాదగిరి, వార్డు సభ్యులు శారద, భిక్షమాచారి, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, మోహన్‌రావు, ఉపాధ్యాయుడు భూపాల్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, రమేష్, జంగయ్య, సైదులు, యాదమ్మ, దివీస్ ప్రతినిధులు వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ ప్రారంభం

తుర్కపల్లి : మండలంలోని పల్లెపహాడ్ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో దివీస్ లేబరేటరీ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వీణ, జయలక్ష్మి, మంజుల, హా రతి, బాలకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ పోచమల్లు పాల్గొన్నారు.

సామాజిక సేవే 'కల్పన' ఫౌండేషన్ ధ్యేయం

భూదాన్‌పోచంపల్లి : సామాజిక సేవే కల్పన ఫౌండేషన్ ధ్యేయమని ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత అన్నారు. బుధవారం కల్పన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములుకు అంతిమయాత్ర వాహనాన్ని అందజేశారు. కార్యక్రమంలో కల్పన ఫౌండేషన్ సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, మణిందర్, లావణ్య, భారత పురుషోత్తం, నర్సింహ పాల్గొన్నారు.